## ఏపిజివిబి బ్యాంకు మేనేజర్ల సహకారంతో సైకిల్ పంపిణీ



**కేటిదొడ్డి,జూన్ 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో జిహెచ్ఎం అధ్యక్షతన, సిఆర్‌పి ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఆర్‌పిఎఫ్ కన్వీనర్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పూజారి తండా, సుల్తాన్‌పురం గ్రామం నుండి నందిన్నె హైస్కూల్‌క రావడానికి ఉదయం 6 కి.మీ. సాయంత్రం ఆరు కిలోమీటర్లు కాలినడక ద్వారా బడికి రావడం ఇబ్బందిగా ఉండటం వల్ల పిల్లలు స్కూల్‌కు రాకుండా డ్రాప్ అవుతున్నారు. పిల్లలకు చదువులు ఎక్కడ ఆటంకం కలగకుండా ఉండాలని ఎపిజివిబి మేనేజర్లు, దినేష్, రామాంజనేయులు సైకిళ్లు ఇప్పించినందుకు పిల్లలు, తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎమ్‌విఎఫ్ స్టేట్ కో ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, జిహెచ్ఎం విజయభాస్కర్, సిఆర్‌పిఎఫ్ కన్వీనర్ వెంకటేశ్వర్‌రెడ్డి, కో కన్వీనర్ వీరన్న, సభ్యులు ఆంజనేయులు, నాగిరెడ్డి, టీచర్స్ ఎంవిఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ సాయికుమార్, మండల ఇంఛార్జి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**కేటిదొడ్డి, జూన్ 26 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను విద్యనభ్యసించాలని కెటిదొడ్డి మండల ఎస్సై శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పోలీస్ శాఖల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు, ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతను ఉద్దేశించి ఎస్సై శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడమని తమకు మాట ఇవ్వాలని విద్యార్థినీ, విద్యార్థులచే ప్రమాణం చేయించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. టోల్ ఫ్రీ నం. 14500లకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, దాస్‌నాయుడు, ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు జయన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రమాణస్వీకారం చేయనున్న కన్నయ్యశెట్టి ఎన్నిక



**దేవరకద్ర,జూన్ 26 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ది పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు లిమిటెడ్ డైరెక్టర్‌గా దేవరకద్రకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కల్వ కన్నయ్యశెట్టి గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. మహబూబ్‌నగర్‌లో ఈ నెల 22న 2024 ఏడాదికి గాను మహబూబ్‌నగర్ ది పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు లిమిటెడ్ డైరెక్టర్లుగా దాదాపు 12 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.అందులో దేవరకద్రకు చెందిన కల్వ కన్నయ్యశెట్టి కూడ ఉన్నారు.ఈ సందర్భంగా సంబందిత బ్యాంకు ఎన్నికల అధికారి డైరెక్టర్ నియామక పత్రాన్ని కల్వ కన్నయ్యశెట్టికి అందజేశారు.ది పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు లిమిటెడ్ డైరెక్టర్‌గా ఎన్నికైన కల్వ కన్నయ్యశెట్టిని పలువురు అభినందించారు. మహబూబ్‌నగర్‌లోని వాసవిగార్డెన్‌లో ఉదయం 11లకు జరుగు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఇమిడియేట్ పాస్ట్ చైర్మెన్ జి,క్రిష్ణయ్య,సద్గురు శ్రీ రాం మోహన్‌స్వామి,మున్సిపల్ చైర్మెన్ ఆనంద్‌గౌగ్ తదితరులు హాజరుకానున్నారు.

## పర్యావరణ పరిరక్షకుడు... జంతు ప్రేమికుడు కృష్ణ సాగర్‌కి స్వాగతం పలికిన బి.ఆర్.ఎస్ నేతలు

**పాదయాత్ర చేస్తున్న కృష్ణ సాగర్ నీ అభినందించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి...!**



**వనపర్తి టౌన్ జూన్ 26 ప్రభాతవార్త :** వాతావరణ కాలుష్య నియంత్రణ కొరకు చెట్లు నాటాలి చెట్లు నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో వుంటారని ప్రజలను చైతన్యం చేస్తూ అలంపూర్ నుండి హైదారాబాద్ వరకు పాద యాత్ర చేస్తున్న హోంగార్డ్ చీర్ల కృష్ణ సాగర్ ని భగీరథ చౌరస్తాలో కలిసి బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ సాగర్ ఒక్కడిగా బయలుదేరి సమాజములో ఉన్న రుగ్మతలను, మూఢ నమ్మకాలను దూరం చేస్తూ పర్యావరణాన్ని కాపాడాని, జంతువులను ప్రేమించాలని చేస్తున్న కృషిని కొనియాడారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృష్ణ సాగర్ కి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, తిరుమల్, నాగన్న యాదవ్ కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోనూర్ యాదగిరి, మత్తు కృష్ణ, నరేందర్ గురుస్వామి, బిజెపి అధ్యక్షులు బచ్చురాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల జనార్ధన్ సాగర్, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాలువకు మరమ్మతు చేపట్టి సాగు నీరందించండి

**కాచ్‌వార్ ఎంపిటిసి సభ్యుడు జి.బలరాంరెడ్డి**



**మక్తల్,జూన్ 26 ప్రభాతవార్త :** సంగంబండ రిజర్వాయర్‌లో లెవల్ లెఫ్ట్ కెనాల్ నుండి సంగం బండ గ్రామ శివారులోని ఆయకట్టు భూములకు సాగునీరు అందించే పంట కాలువలో కంప చెట్లు పెరిగిపోయి రైతులకు సాగునీరు అందడం లేదని తక్షణమే కంపచెట్లు తొలగించడంతో పాటు మరమ్మతులు చేపట్టి సాగు నీరందించాలని కాచ్‌వార్ ఎంపిటిసి సభ్యులు జి. బలరాంరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన రైతులతో కలిసి సంగంబండ శివారులో పంట కాలువను పరిశీలించారు. సంగంబండలో లెవల్ లెఫ్ట్ కెనాల్ దగ్గర బండను తొలగించామని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు ఎక్కడ సాగునీరు అందించారో చెప్పాలన్నారు. నామమాత్రంగా పనులు చేయడంతో చివరి ఆయకట్టు భూములకు సాగునీరు పూర్తిగా అందడం లేదన్నారు. కొద్దిపాటి నీటిని విడుదల చేసి ప్రగల్భాలు పలకడం సరికాదన్నారు. తక్షణమే రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పంట కాలువ మరమ్మత్తు చేపట్టి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.



కాలువలలో పిచ్చిమొక్కలు పెరిగి మరమ్మతులు చేయని దృశ్యం

# మాదక పదార్థాలతో జీవితాలు నాశనం..

### యువత సన్మార్గంలో పయనించాలి : ఎస్సై జగన్‌మోహన్

**లింగాల,జూన్ 26 ప్రభాతవార్త :** యువత మాదక పదార్థాలు, ద్రవ్యాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై జగన్‌మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యార్థులచే పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి, మాదక పదార్థాలు ద్రవ్యాలపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్‌మోహన్ మాట్లాడుతూ ఎక్కువ శాతం మంది యువత మాదక పదార్థాలు, ద్రవ్యాలను మొదటగా సరదాగా తీసుకుని తర్వాత బానిసలుగా మారుతున్నారని తెలిపారు. మాదక పదార్థాలు సేవించిన మత్తులో యువత ఉన్మాదులుగా మారి హింసాయుత సంఘటనలకు పాల్పడుతున్నారన్నారు. మాదక పదార్థాలకు బానిసలుగా మారినట్లయితే వారి తల్లిదండ్రులు, కుటుంబం, స్నేహితులు, సమాజంపై వారి ప్రభావం పడుతుందని తెలిపారు. జీవితాలను చాలా చక్కగా తీర్చిదిద్దుకోవాల్సిన వయస్సులో ఎక్కువ శాతం యువత మాదక పదార్థాలు, ద్రవ్యాలకు బానిసలుగా మారడం వల్ల వారి జీవితాలు ఎందుకు పనికిరాకుండా పోవడమే



లింగాలలో మాదక పదార్థాలు ద్రవ్యాలపై విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై జగన్‌మోహన్

కాకుండా అభివృద్ధి కుంటుపడేందుకు కూడా కారణమవుతున్నారని తెలిపారు. లింగాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణా ఇతర మత్తు పదార్థాలు పానీయాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని ఇందులో భాగంగా అక్రమ రవాణా నియంత్రణ కోసం తనిఖీలు దాడులు కొనసాగిస్తున్నదని పేర్కొన్నారు. యువతను సన్మార్గంలో పయనింపజేయాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. గంజాయి, ఇతర మాదక పదార్థాలు, ద్రవ్యాలు అక్రమ రవాణాకు పాల్పడిన, విక్రయించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, హిస్టరీ షీట్లను తెరవడం జరుగుతుందని తెలిపారు. గంజాయితో పాటు ఇతర రకాల పదార్థాలు, ద్రవ్యాలు విక్రయాలు, అక్రమ రవాణాకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త సాహూ మహారాజ్

**బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్**



శివాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బిసి సేన నాయకులు

**జడ్చర్ల,జూన్ 26 ప్రభాతవార్త :** విద్యా వ్యవస్థతో పాటు పరిపాలన వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప మహానుభావుడు సాహూ మహరాజ్ ఛత్రపతి శివాజీ అని బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. ఛత్రపతి సాహు మహరాజ్ 146వ జయంతిని పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలోని బిసి సేన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తను సింహాసనం అధిష్టించే నాటికి తన రాజ్యంలో అన్ని రంగాల్లో బ్రాహ్మణులు నిండిపోవడం చూసిన సాహు మహరాజ్ బ్రాహ్మణేతరులని ఉన్నత ఉద్యోగాల్లోకి తెస్తే తప్ప వారి సామాజిక హోదాలో, జీవితాల్లో మార్పు రాదని భావించి వారికి స్కూల్స్, హాస్టల్స్ ప్రారంభించి విద్యను ఉద్యమంగా నడిపారని ఆయన సేవలను కొనియాడారు. కొల్హాపూర్ పట్టణంలో అన్ని కులాల వారికి హాస్టల్స్ నిర్మించి, ప్రతి గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పరచి అందరికి ఉచిత నిర్బంద ప్రాథమిక విద్యనందించాడని గుర్తు చేశారు. పాఠశాలలకు సొంత భవనాలు ఏర్పడే వరకు గ్రామాల్లోని ఆలయాలను, చావడీలను పాఠశాలలుగా వాడాలని, గ్రామంలో ఏ కులస్తులు మెజారిటీగా ఉన్నారో ఆ కులపు వ్యక్తినే ఉపాధ్యాయుడిగా నియమించాడు. వ్యవసాయం ఇతర వృత్తులు చేసే వయోజనుల కోసం రాత్రి పాఠశాలలను ఏర్పాటు చేసి వయోజనులకు విద్యనందించిన గొప్ప సంస్కర్త అని తెలిపారు. గ్రామ పరిపాలన రంగంలో వంశపారం పర్యంగా వచ్చే ముఖ్యులైన పటేల్ (పాటిల్), పట్వారీ (కులకర్ణి), వ్యవస్థని 1918లో రద్దు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిసి సేన మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సింలు, జిల్లా నాయకులు కుర్వ గడ్డపల్లి గోపాల్, మల్లె బోయిన్‌పల్లి గోపాల్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగపూర్ భీమ్‌రాజ్, నరెెందర్, కావలి రాములు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రావ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్సై

**ఎన్ ఎస్ఎస్, పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ, అవగాహన సదస్సులు**



ఎన్ ఎస్ఎస్, పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ

**మల్దకల్ జూన్ 26 ప్రభాతవార్త :** యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని మండల ఎస్సై సురేష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, పోలీసుశాఖల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు, ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ. డ్రగ్స్ బారిన పడమని తమకు మాట ఇవ్వాలని విద్యార్థినీ విద్యార్థులచే ప్రమాణం చేయించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. టోల్ ఫ్రీ నెం. 14500 కు సమాచారం అందించాలన్నారే. ఇన్చార్జి ప్రిస్సిపాల్ నరసింహులు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిస్సిపాల్ నరసింహులు, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రామాంజనేయులు గౌడ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 4న ముగియనున్న జడ్పిటిసి, మండల పరిషత్ అధ్యక్షుడు పదవి కాలం

**మల్దకల్ జూన్ 26 ప్రభాతవార్త:** వచ్చె నెల నాలుగో తేదీన మండల జడ్పిటిసి మండల పరిషత్ అధ్యక్షుల పదవికాలం ముగియనున్నది. మండలంలో ఇప్పటికే సర్పంచుల పదవికాలం ఫిబ్రవరి నెలలో ముగిసిపోయింది. గ్రామపంచాయితీలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించే అవకాశం లేదని, బీసీ జనగణన తర్వాతే గ్రామపంచాయితీ, ఎంపిటిసి , జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తుంది. ఒక వైపు వచ్చే అక్టోబర్ నెలలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ ఆధారంగానే ఎన్నికలకు వెళ్లాలని ఆలోచిస్తుంది. గత ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయితీ ప్రాదేశిక స్థానాలు రిజర్వేషన్లు పది సంవత్సరాలు వర్తించేలా చట్టం రూపొందించి అమలు చేసిందని రద్దు చేసి కొత్తగా రిజర్వేషన్ల ప్రక్రియ చేపడతారా? పాత విధానాన్ని అమలు చేస్తారా ? అన్న దానిపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. జడ్పిటిసి మండల పరిషత్ అధ్యక్ష పదవి కాలం వచ్చే నెల ముగియను ఉండడంతో ప్రజాప్రతినిధుల పదవి కాలం పొడిగిస్తారా? ప్రత్యేక పాలన అధికారులను నియమిస్తారా? అన్న దానిపై కూడా ప్రభుత్వం నుండి స్పష్టత రావాల్సి ఉంది. మండలంలో బిఆర్ఎస్ నుండి ఎంపీపీ, జడ్పిటిసి గెలుపొంది కొనసాగుతున్నారు. కొంతమంది ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. వీటికి కూడా ప్రత్యేక అధికారులు నియామకం చేస్తే వచ్చే అక్టోబర్ నెల వరకు ఇంకా స్థానిక సంస్థలు ఎన్నికలు ఉండే అవకాశం లేదని అధికారులు అంటున్నారు. ఇంకా ఎనిమిది రోజులు మాత్రమే పదవీకాలం ముగుస్తుంది.

## ఫిజుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి ఏబీవీపీ డిమాండ్



పాఠశాలల సమస్యలు పరిష్కరించాలంటూ ఆత్మకూరులో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ జూన్ 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్లు దోపిడికి గురవుతున్న నేపథ్యంలో ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధారం రోజు ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ ఏబీవీపీ రాష్ట్ర కిమిటీ పిలుపుమేరకు ఆత్మకూరు మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల తరగతులను బహిష్కరించి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కోసం చర్యలు తీసుకుంటామంటూ ప్రతి సంవత్సరం కూడా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ అటు విద్యార్థులు ఇటు విద్యార్థుల తల్లిదండ్రుల అను మోసానికి గురిచేస్తుందని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేకున్నా ప్రైవేటు పాఠశాలలకు మాత్రం విచ్చలవిడిగా అనుమతులు కొనసాగిస్తూ పరోపక్షంగా విద్యాదోపిడికి ప్రభుత్వం కారణమవుతుందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ పోస్టులకు తక్షణమే భర్తీ చేసి ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలకు కొనుక్కుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన పత్రం ఆత్మకూరు ఎంఈఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు విగ్నేష్, నిఖిల్, రఘు తదితరులతో పాటుగా పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి సిపిఐ డిమాండ్



ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**ఆత్మకూర్ జూన్ 26 ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు రైతు భరోసానిధులను వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు రాబర్ట్ డిమాండ్ చేశారు. మేరకు ఆయన బుధవారం రోజు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎకరాకు 7500 రూపాయల చొప్పున రైతు బరోసా నిధులు విడుదల చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా కాలయాపన చేయకుండా రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు ఇప్పటికి ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్న నేపథ్యంలో రైతులు పెట్టుబడుల నిమిత్తం మధ్య దళారీలను ఆశ్రయించి నష్టపోతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ ఆగష్టు 15 లోగా చేస్తామన్న హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పినప్పటికి రైతు భరోసానిధుల విడుదల విషయంలో మాత్రం నిబంధనలు విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఆయన హితోపలికారు రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షాపాతీగా వ్యవహరిస్తామంటూ ప్రకటనలకు పరిమితం కాకుండా ఆచరణలో రుజువు చేయాలని ఆయన కోరారు. అంతేకాకుండా రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచి వ్యవసాయాన్ని అభివృద్ధి పరిచే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సహకారంతో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మోష రవీందర్ తదితరులు ఉన్నారు.

### జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావును కలిసిన

## అలంపూర్ కాంగ్రెస్ నాయకులు



**గద్వాల ప్రతినిధి జూన్ 26 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాకు నూతన ఎస్పీగా వచ్చిన శ్రీనివాసరావుకి రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, ఆర్డీఎస్, మాజీ చైర్మన్ తనగల సీతారామ రెడ్డి లు బుధవారం కలిశారు. జోగులాంబ గద్వాల జిల్లా కు నూతన ఎస్పీగా వచ్చి బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస రావు ని కలిసి అభినందించారు. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

### కోయిల్‌సాగర్‌లో

## 14.6 ఫీట్లకు చేరిన నీటిమట్టం

**- ప్రాజెక్టులోకి వచ్చిచేరుతున్న కృష్ణాజలాలు**

**దేవరకద్ర,జూన్ 26 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. జూరాల నుండి కోయిల్‌సాగర్‌కు కృష్ణాజలాలు తరలిస్తుండటంతో ప్రాజెక్టులో నీటిమట్టం పెరుగుతుంది.ప్రాజెక్టులో బుధవారం సాయంత్రం నాటికి 14.6 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది.

## రూ.2459 ధర పలికిన సోన

**దేవరకద్ర,జూన్ 26 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు బుదవారం రైతులు 12 కింటాళ్ళ సోన(ఆర్ఎన్ఆర్) ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2459 ధర పలికింది.అతి తక్కువగా కూడ అంతే ధన పలికింది.అలాగే మార్కెట్‌కు 81 కింటాళ్ళ ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.దీనికి కింటాల్‌కు అత్యదికంగా రూ.3100 ధర పలికింది.అతి తక్కువగా రూ.1920 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## అప్పయ్యపల్లి నర్సరీని సందర్శించిన ఆర్డిఓ



**వనపర్తి రూరల్ జూన్ 26 ప్రభాతవార్త :**వనపర్తి ఆర్డిఓ పద్మావతి అప్పయ్యపల్లి గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించారు. నర్సరీ నిర్వహణ సక్రమంగా చూసుకోమని అదేవిధంగా పూల మొక్కలను కూడా పెంచమని సూచనలు చేశారు. రాబోయే హరితహారం మొక్కలు నాటే కార్యక్రమానికి అందరూ సిద్ధంగా ఉండాలని పెద్ద మొక్కలు నాటే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెట్లు సంరక్షణ తో పాటు సకాలంలో నాటే విధంగా తయారు చేయాలి. అని ఇక్కడ ఉన్న సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పద్మావతి తో పాటు ఎంపీడీఓ రాఘవ, ఎంపీఓ సుదర్శన్ పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన హైస్కూల్ ఉపాధ్యాయులు



**ఉప్పునుంతల,జూన్ 26 ప్రభాతవార్త :** డ్రగ్స్ మహమ్మారి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఉప్పునుంతల ఎస్సై లెనిన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం, గెజిటెడ్ హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్సై లెనిన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఎఎస్సై సుజ్ఞానం, పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, పోకల సతీష్, శ్యామ్‌సుందర్‌గౌడ్, పోల శ్రీధర్, పిడి పర్వతాలు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు తప్పవు

**మక్తల్ సిఐ జి.చంద్రశేఖర్**



మైనర్లు నడుపుతున్న, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు పట్టుకున్న పోలీసులు

**మక్తల్, జూన్26 ప్రభాతవార్త:** మక్తల్ పోలీస్ సర్కిల్ పరిధిలో మైనర్ బాలలకు వాహనాలను నడిపేందుకు ఇస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని మక్తల్ సిఐ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మైనర్లు నడుపుతున్న వాహనాలు, అలాగే నంబర్ ప్లేట్‌లేని వాహనాలను సీజ్‌చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ బైకులు, కార్లను డ్రైవింగ్ చేసేందుకు ఇవ్వకూడదని అన్నారు మైనర్లు వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. అందుకే మక్తల్ పోలీస్ స్టేషన్, సర్కిల్ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్ డ్రైవింగ్‌ను ఉపేక్షించేది లేదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులతో పాటు వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. బైకులు, కార్లకు ఫ్యాన్సీ నంబర్ ప్లేట్లను వాడకుండా రవాణాశాఖ రూపొందించిననంబర్ ప్లేట్లు మాత్రమే వాడాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఎస్సై



**అయిజ జూన్ 26 ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎస్సై విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం డ్రగ్స్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతతో డ్రగ్స్ తరిమి కొడదాం యువతను కాపాడుదాం. మత్తు మందుకు నువ్వు బానిస అయితే చావు నీకు దగ్గరైతది, డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాధ్యత, నూరేళ్ల జీవితాన్ని మత్తులో ముంచక కుటుంబాన్ని రోడ్డున పడవేయకు, నీ జీవిత గమ్యాన్ని నూరేళ్ల జీవితాన్ని మత్తు మందుకు తాకట్టు,పెట్టకు, డ్రగ్స్ మహమ్మరిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దామని విద్యార్థులతో స్లోకన్స్ ఇస్తూ చౌరస్తా నుండి కొత్త బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యన్.జ్యోతి, స్కూల్ విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని రకాల వైద్య సదుపాయాలతో ప్రభుత్వ వైద్య సేవలు

**గద్వాల ప్రతినిధి జూన్ 26 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపర్డెంట్ నవీన్ క్రాంతి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉండి వైద్యం అందిస్తామని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ నవీన్ క్రాంతి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రవేట్ నర్సింగ్ హోమ్ డాక్టర్ పై దౌర్జన్యం చేసి చేయి చేసుకున్నారని జిల్లాలోని ప్రైవేట్ నర్సిగ్ హోమ్లను మూడు రోజులు బందుకు పిలుపునిచ్చిన ప్రైవేట్ డాక్టర్ల అసోసియేషన్. పట్టణంలోని ప్రైవేటు ధవాఖానాలో ఎలాంటి కేసులు వచ్చినా వైద్యం ట్రీట్మెంట్ చేయకూడదని ప్రైవేట్ నర్సింగ్ డాక్టర్స్ అన్నారు. కానీ పట్టణ ప్రజలు ఎలాంటి అధైర్య పడకుండా వివిధ రకాల పేషెంట్లు ప్రభుత్వ ఆసుపత్రిని ఆశయిస్తున్నారు. ప్రభుత్వం ఆసుపత్రిలో అన్ని రకాల రోగులకు అన్ని పరీక్షలు జరిపి మంచిగా ట్రీట్మెంట్ ఇస్తున్నామని ఆసుపత్రి సూపర్డెంట్ నవీన్ క్రాంతి మీడియా ముఖంగా తెలియజేశారు. 24 గంటలు అందుబాటులో డాక్టర్స్, నర్సులు రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండి ట్రీట్మెంటహ్ చేస్తామని ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని అన్నారు. పట్టనంలో మూడు రోజులు ప్రభుత్వ ప్రైవేట్‌హ నర్సిగ్ హోమ్స్ బంద్ సందర్భంగా బుధవారం ఔట్ పేషెంట్లు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారని, అందరికీ అందుబాటులో ఉండి వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఎవరు అధైర్య పడకుండా ఎనీటైం ప్రభుత్వ ఆసుపత్రి ఆశ్రయించవచ్చని ధైర్యం చెప్పారు. డాక్టర్స్ అందుబాటులో ఉంటామని అన్నారు.

## మత్తు మందుకు బానిస కావద్దు

**●న్యాయవాది గంట కవితా దేవి**



విద్యార్థి సదస్సులో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి గంట కవితాదేవి

**గద్వాల ప్రతినిధి జూన్ 26 ప్రభాతవార్త:** యువత మత్తు మందుకు బానిస కావద్దని జిల్లా న్యాయ సేవాసంస్థ కార్యదర్శి, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితా దేవి అన్నారు. స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్స్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల మానవ అక్రమ వ్యతిరేక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విద్యార్థి అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్రటరీ కం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జిస్టు మూడు కవితాదేవి మాట్లాడుతూ ఈ వయస్సులో మాదక ద్రవ్యాలకు , మత్తు పదార్థలకు తేలికగా ఆకర్షితులు కావడానికి అవకాశం ఉందని కానీ వీటి ద్వారా వచ్చే దుష్ప్రరిణామాలను తెలుసుకుని వాటికి దూరంగా ఉండటం ద్వారా జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీపతినాయుడు, ఇకాక్ కోఆర్డినేటర్ కాప్టర్‌పి.అవీన, మంజులత ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వి.మనోజ్ కుమార్,డా.నర్సింహులు, తదితర సీనియర్ అద్యాపకులు రాధాకృష్ణమూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**లింగాల,జూన్ 26 ప్రభాతవార్త:** వానాకాలం దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో సీజన్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో త్రాగునీరుకు ఇబ్బందులు లేకుండా చూడాలనిపంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఎన్ఎంఎస్ యాప్ లో తప్పనిసరిగా హాజరు నమోదు చేయాలన్నారు. ఎరువుల తయారీ షెడ్డు, క్రిమిటోరియం,పల్లె ప్రకృతి వనం పరిశుభ్రంగా ఉంచాలని, నర్సరీలో మొక్కలకు నీరు క్రమంతప్పకుండా అందించే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.గ్రామాల్లో జరుగుతున్న పనుల పక్కనబోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. మొక్కలకు (అవెన్యూ ప్లాంటేషన్) ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. నర్సరీలో ఉన్న మొక్కల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిఓకర్ణ,ఏపిఓ హిమాంఅలీ, ఈసీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు టిఏలు, ఎఫ్ఏలు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపిడిఓ

# బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికి అప్పగించాలి

**■సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**




బొగ్గు గనులపై నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

**కొత్తకోట జూన్ 26 ప్రభాతవార్త:** బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికి అప్పగించి వేలం పాటను ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జబ్బార్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం మండల కమిటీ సమావేశం మదనాపూర్‌లో నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం బొగ్గు గనుల వేలంపాటకు వ్యతిరేకంగా మదనాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ దేశంలో 500 బొగ్గు గనులు ఉండగా ఇప్పటికే 300 బొగ్గు గనులను ప్రైవేటు, కార్పోరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టపెట్టారని నేడు 67 బొగ్గు గనులను వేలం పాట ద్వారా ప్రైవేటు, కార్పోరేటు గుత్త పెట్టుబడిదారులకు వేలంపాట ద్వారా అప్పగించేందుకు సిద్ధమయ్యారని మండిపడ్డారు, దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. గనులను ప్రైవేటు కార్పోరేటు శక్తులకు కట్టబెట్టడానికి పదో విడత వేలం ప్రక్రియ మొదలు పెట్టారని, రాష్ట్రానికి చెందిన జి.కిషన్ రెడ్డి గనుల శాఖ పదవి చేపట్టగానే తెలంగాణకు తీరని అన్యాయం చేయబోతున్నారని విమర్శించారు. తెలంగాణలోని సింగరేణి ప్రాంతంలోని శ్రావణ పల్లి బొగ్గు బ్లాక్‌ను కూడా వేలం వేయడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ బొగ్గు బ్లాకులను వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు కేంద్రం తీరు నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గతంలో ఆంధ్రప్రదేశ్ కు టన్ను 3500 నుండి 4 వేల మధ్య అమ్మే సింగరేణి బొగ్గు అందక బహుశ ఆ సాకుతో టన్ను 18 వేలకు ఏకంగా ఆదాని ద్వారా నుంచి 17 లక్షల టన్నుల బొగ్గు కొన్నారు. ఈ భారం ఆ రాష్ట్ర ప్రజలు మోయాల్సిందే. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటు ఆసాములకు కట్టబెట్టేందుకు నేషనల్ మానిటేషన్ పైప్‌లైన్ 2021-22 బడ్జెట్లో ప్రకటించి 2025 నాటికి మొదట ఆరు లక్షల కోట్ల లీజుపై ప్రైవేటు వారికి అప్పగించారని ఆ తర్వాత 11 లక్షల కోట్లు బంగారు పళ్లెంలో పెట్టి అప్పగించాలని భావించారు. కీలకమైన కోల్మైన్ రంగంలో ఈ వేలంపాట ప్రక్రియకు తలుపులు తీయడం మరో విధమైన ప్రైవేటీకరణ దారి విధాఖ స్టీల్ ప్లాంట్ కు ఐరన్ ఓరు క్యాప్టింగ్ మెయిన్స్ ఇవ్వకపోవడం ఆ రకంగా దాన్ని నష్టాల్లోకి నెట్టేయడం ఆ తర్వాత ప్రైవేటు వారికి అప్పగించడం మరోరకమైన ప్రైవేటీ కరణ ప్రక్రియ కాబట్టి దీనికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు ఈ ప్రభుత్వ రంగ సంస్థల కాపాడుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు, వనపర్తి జిల్లా కేంద్రంలో జూన్ 28న జరిగే నిరసన కార్యక్రమాన్ని కూడా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, మండల కార్యదర్శి వెంకట రాములు, కొత్తకోట మండలకార్యదర్శి బొబ్బలి నిక్సన్, మండల నాయకులు ప్రసాద్, విష్ణు, వెంకటేష్, మొగలి, మణి వర్ధన్, మాసన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

**●ఏబీవీపీ పూర్వ జిల్లా కన్వీనర్ అజయ్**



విద్యార్థులతో ఏబీవీపీ నాయకులు

**కొత్తకోట జూన్26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి విద్య హక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలనీ ఏబీవీపీ పూర్వ జిల్లా కన్వీనర్ అజయ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏబీవీపీ రాష్ట్ర పిలుపు మేరకు పాఠశాల కళాశాలలు సంపూర్ణ బందు విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ప్రభుత్వం మారితే పాలనలో మార్పు వస్తుందని ఆశపడ్డం కానీ ఇలాంటి మార్పు రాలేదని అలాగే విద్య వ్యవస్థను ముందుకు తీసుకెళ్తున్నాం అని చెప్పుకోవడమే తప్ప చేసింది. ఏం లేదని అన్నారు. విద్య వ్యవస్థను పూర్తిగా నీర్వర్యం చేస్తుందని ఎక్కడ కూడా విద్య హక్కు చట్టం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం పేద పిల్లలకు ఉచిత ఫీజులు అంటూ సామాన్య ప్రజలను ప్రైవేట్ సంస్థలు దోచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి వసతులను పరిశీలించారు. పాఠశాలలో బాలికలకు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదనపు గదులు లేక చాలిచాలని గదులలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని సంవత్సరాలు మారుతున్నాయి కానీ పాఠశాల పరిస్థితులు మారడం లేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖకు మంత్రిని కేటాయించి విద్య వ్యవస్థను బలోపేతం చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శివకుమార్, మహేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతే మానవ వికాసానికి దోహదం

**●జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ●చిన్నరాజమూర్‌లో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన**



ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర,జూన్26 ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతే మానవ వికాసానికి దోహదమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్‌రెడ్డి అన్నారు.అందుకే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.దేవరకద్ర మండలం చిన్నరాజమూర్‌లో బుధవారం దాతలు రాజమూర్ యంపీటీసీ సుగుణ,వెంకటయ్యలు నెలకొల్పిన శ్రీఆంజనేయస్వామి విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతకు సమయాన్ని కెటియించడానికి ప్రయత్నించాలన్నారు. అందులో ఉన్న మానసిక ఉల్లాసం ఎందులో లబించదన్నారు.భక్తి మార్గమే మానవాళికి ముక్తిమార్గమన్నారు.

**దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు:** ఈ సందర్భంగా చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడికి పూర్ణకుంభంతో పురోహితులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.ఎమ్మెల్యేపై పురోహితులు అక్షింతలు చల్లి ఆశిర్వచనం పలికారు. స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిల్ రెడ్డి,ఒబిసి మండలం అధ్యక్షుడుగోపాల్,కొండగోవర్ధన్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,ఆదిహన్మంత్‌రెడ్డి,కోనరాజశేఖర్,భరత్‌కుమార్,కుమార్,వై.గోవర్ధన్‌రెడ్డి, జవహార్,గద్మల రాజేందర్‌లతో పాటు మండలంలోని ఆయా గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం!

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉందాం: ఎస్సై నాగశేఖర్‌రెడ్డి**



డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

**బిజినేపల్లి,జూన్ 26 ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని మాదక ద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని ఎస్సై నాగశేఖర్‌రెడ్డి అన్నారు. సే నోటు డ్రగ్స్ అనే అంశంపై స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బుధవారం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని ఎస్సై నాగశేఖర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని ఎస్సై నాగశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు.మాదక ద్రవ్యాలతో జరిగే నష్టాలను వివరించారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలు మనుషుల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తున్నాయని ఎంతోమంది జీవితాలు మధ్యంతరంగా ముగిసిపోతున్నాయన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్ద ఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారి తీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ అవగాహన ర్యాలీలో హెడ్ కానిస్టేబుల్ మద్దిలేటి పోలీస్ సిబ్బంది జితేందర్, అంజి, నరసింహ, శంకర్,రవి, శివ, అమృత, అంకిత విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడే అధికారులను సస్పెండ్ చేయడం సంతోషకరం

**ఆర్ఐ వెంకట్‌రెడ్డి అధికార దుర్వినియోగంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితుడు రాఘవేందర్**



రాఘవేందర్, బాధితుడు

**బాలానగర్,జూన్ 26 ప్రభాతవార్త:** బాలానగర్ ఆర్ఐ వెంకట్‌రెడ్డిపై లోతైన దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడే అధికారులను సస్పెండ్ చేయడం సమంజసమేనని హేమాజీపూర్ గ్రామ నివాసి రాఘవేందర్ సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. హేమాజీపూర్ గ్రామంలో సర్వే నంబర్ 113లో తన తండ్రికి సంబంధించిన భూమి వివాదంలో ఉండగానే ఆర్ఐ కావాలని జోక్యం చేసుకుని, ఎకరం భూమిని ఇతరుల పేరుపైన మార్పిడి చేయించారని ఆరోపించారు. వివాదం ఉన్న నేపథ్యంలో ఈ భూమిపై ఎలాంటి ట్రాన్సాక్షన్స్ జరపవద్దని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని, అలాగే అప్పటి జిల్లా కలెక్టర్ రవినాయక్‌కు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని తెలిపారు. అలాగే జడ్చర్ల కోర్టులో కూడా పిటిషన్ వేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇదేమి పట్టించుకోని ఆర్ఐ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఎకరం భూమిని ఇతరుల పేరుపై ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగిందని తెలిపారు. ఇదే విషయాన్ని పలువురు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. అంతలోనే ఆర్ఐ సస్పెండ్ కావడం మంచి పరి ణామం అని, అడ్డు లేకుండా చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఆర్ఐ వ్యవహరించారని ఆరోపించారు. ఆర్ఐ వెంకట్‌రెడ్డి చేతిలో ఎంతో మంది బాధితులు మోస పోయారని,వారందరిని కలుపుకొని ఆర్ ఐపై మూకుమ్మడి చర్యలకు పూనుకుంటామని పేర్కొన్నారు. విలేఖరుల సమావేశం అనంతరం ఆయన బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఆర్ఐ వెంకట్‌రెడ్డిపై ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

## ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి



ప్రమాదంలో మృతి చెందిన యువకుడు

**అయిజ జూన్ 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏక్లాస్‌పురం గ్రామినికి చెందిన కళ్యాణ్ గౌడ్ అనే యువకుడు ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. కుటుంబ సభ్యులు గ్రామాస్తులు తెలిపిన ప్రకారం వడ్డేపల్లి మండలం తనగల గ్రామం సమీపంలో ఆ యువకుడు నడుపుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. దీంతో ఆ యువకుడి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## సమిష్టి కృషితో డ్రగ్స్ మహమ్మారిని పారదోలుదాం

**■ఉప్పునుంతల ఎస్సై లెనిన్**



డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై లెనిన్

**ఉప్పునుంతల,జూన్26 ప్రభాతవార్త:** ప్రాణాంతకమైన డ్రగ్స్ మహమ్మారిని సమిష్టి కృషితో పారద్రోలమని ఉప్పునుంతల ఎస్సై లెనిన్ పిలుపునిచ్చారు. బుధవారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఉప్పునుంతలలో పాఠశాల విద్యార్థులచే పోలీస్ సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మాదకద్రవ్యాల నివాంణపై పలు రకాలుగా నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై లెనిన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల అరికట్టే విధానంపై యువత, సభ్య సమాజం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా,దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగంగా క్రియాశీల భాగస్వామిని అవుతానని డ్రగ్స్ వాడడం వల్ల జరిగే నష్టంపై వారు అవగాహన కల్పించారు. అనంతరం మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వాటి దుర్వినియోగం,జరిగే పరిణామాలపై తాను దూరంగా ఉంటానని, నాతోపాటు ఏఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములము అవుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లెనిన్‌తో పాటుఏఎస్సై సుజ్ఞానం,హైస్కూల్ ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌గౌడ్,చంద్రశేఖర్, పిడిపర్వతాలు,పిసిలు భానుప్రకాష్‌రెడ్డి, శ్రీనివాసులు, రేణుక, హైస్కూల్ పాఠశాలల విద్యార్థులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష

**గద్వాల ప్రతినిధి జూన్26 ప్రభాతవార్త:** మైనర్ బాలికపై హత్యాచారానికి యత్నించిన పోక్సో కేసు నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష, 5000/- రూపాయాల జరిమానా విధిస్తూ జిల్లా పీడీజే కోర్టు జడ్జీ ఐ/సి పోక్సో కోర్టు జడ్జి శ్రీకుషా బుధవారం తీర్పును వెల్లడించారు. కేసు వివరాలు: తేది 13.08.2020 నాడు మల్దకల్ లోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలిక పోలీస్ స్టేషన్‌కు వచ్చి తేది 12.08.2020 నాడు కటుంబ సభ్యులతో కలసి పత్తి పొలం లోని సీడ్ క్రాసింగ్ కోసం వెళ్ళి పొలంలో పనులు చేసుకొని సాయంత్రముబహిర్భూమికి పక్క పొలం లోకి పోయి వస్తుండగా ప్రక్క పొలంకు చెందిన నిందితుడు ఆ మైనర్ బాలికను బలవంతంగా పట్టుకొని అరపకుండా ఉండేందుకు నోట్లో బట్ట కుక్కి హత్యాచారయత్నం చేయగా బాలిక గట్టిగాఅరుస్తూ నిందితుడినుండి తప్పించుకొని తమ పొలం లోని అమ్మ నాన్నల దగ్గరకు వెళ్లి జరిగిన విషయం చెప్పి నిందితుడి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు క్రైం నెం 168/2020 యు/ఎస్ 376 ఆర్ /డాబ్లూ 511ఐపిసి, ఎస్ఈసి 7 ఆర్ /డాబ్లూ 8 ఓఆఫ్ పిఓసిఎస్ఓ ఎసిటీ గా కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం అప్పటి జిల్లా పోలీస్ ఉన్న తాధికారులు ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన అప్పటి పోలీస్ ఉన్న తాధికారులు ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన అప్పటి పోలీస్ అధికారులు మైనర్ బాలిక పై నిందితుడు హత్యాచార యతన్నం చేసింది నిజమని తేలడంతో వారిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది.తదుపరి పరిశోధన పూర్తి చేసికోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ తోటశ్రీనివాస రావు ఐపిఎస్ ఆదేశానుపారం కోర్టులో కేసు ట్రయల్ సమయంలో జిల్లా అదనపు ఎస్పీ కె. గుణశేఖర్‌హపర్యవేక్షణలో డి.ఎస్పీ శ్రీనత్యనారాయణ,గద్వాల్ సిఐబీమ్ కుమార్, ఎస్సై సురేష్ గౌడ్ కోర్డులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మెటివేట్ చేయడం జరిగింది. జిల్లా పీడీజే కోర్టు గౌరవ జడ్జీ ఐ/సి పోక్సో జడ్జి కుషా ఇరుపురి వాదనలు విన్న తర్వాత నిందితుడి పై నేరం రుజువైనందున నిందితుడు తెలుగు జయారాం ఎస్/ఓ చిన్న బిసన్న, వయసు- 20 సం॥లు, వృత్తి- కూలీ, ఆర్/ఓ మల్దకల్ మండలం కు 3 సంవత్సరాలు జైలు శిక్ష, 5000/-రూపాయాల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. నేరస్థులకు జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంద్ కుమార్ కోర్టు కానిస్టేబుల్‌లు రామ్ దాస్, స్వామి రాజు సహకరించారు. ఈ సందర్భంగా జిల్లాఎస్పీ కేసు ఇన్వెస్టిగేషన్ అధికారులు అయిన ఎస్సైలు కె. ఓబుల్ రెడ్డి, ఆర్.శేఖర్‌లను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆనంద్ కుమార్, కోర్టు లై సన్ అధికారులు ఎస్సై అరుణ, హెడ్ కానిస్టేబులన సాయిబాబా, కోర్టు డ్యూటీ అధికారులు రామ్ దాస్, స్వామి రాజు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



**బాలానగర్,జూన్ 26 ప్రభాతవార్త:** బాలానగర్ మండల పరిధిలోని బోడ జానంపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పళ్ళు, నోట్‌బుక్స్ అందజేశారు. తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఏదో ఒక సేవా కార్యక్రమం చేయాలనే ఉద్దేశంతో పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పెంటారెడ్డి, సికిందర్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించండి

**మక్తల్ టౌన్,జూన్ 26 ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేయవద్దని ధర్మసమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు అడ్వకేట్ దశరథ్‌కుమార్ డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే నియమించి నాణ్యమైన విద్యనందించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం కలిగి ఉండాలని, ఆడుకోవడానికి పాఠశాల ఆవరణలో ఆటస్థలం ఉండాలన్నారు. అలాగే విద్యహక్కు చట్టం ప్రకారం అన్ని ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలల్లో 25% సీట్లను ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాల పిల్లలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గృహజ్యోతి పథకం జీరో బిల్లు రానివారు ఎంపిడిఓ కార్యాలయంలో సంప్రదించండి

**విద్యుత్ ఏఈ శాంతన్‌తేజ**

**తెల్కపల్లి,జూన్ 26 ప్రభాతవార్త :** ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్నప్పటికి జీరో బిల్ రాని విద్యుత్ వినియోగదారులు, ప్రజలు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సంప్రదించాలని విద్యుత్ ఏఈ శాంతన్‌తేజ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్లేటప్పుడు ప్రజాపాలన దరఖాస్తు సంఖ్య, రేషన్ కార్డు నంబర్, ఆధార్ కార్డు నంబర్, విద్యుత్ బిల్లు, యూనిక్ సర్వీస్ నంబర్‌తో పాటు ఓటిపి కోసం పని చేస్తున్న మొబైల్ నంబర్ తీసుకువెళ్లి సవరణ చేసుకుని గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధిపొందాలని ఈసందర్భంగా వారు కోరారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



పదోన్నతి పొందిన సాయిరమేష్‌ను సన్మానిస్తున్న ఫ్రెండ్లీ షటిల్ సభ్యులు

**కల్వకుర్తిటౌన్, జూన్ 26 ప్రభాతవార్త:** చారకొండ మండలం అగ్రహారం తాండలో పీఎస్ పాఠశాలలో విద్యాబోధన గావిస్తున్న ఉపాధ్యాయులు సాయి రమేష్‌కు ఇటీవల పదోన్నతి లభించింది. సెకండ్ గ్రేడ్ టీచర్ నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై మన్ననూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సాయి రమేష్‌ను కల్వకుర్తి పట్టణానికి చెందిన ఫ్రెండ్లీ షటిల్ సభ్యులు బుధవారం సాయంత్రం షటిల్ గ్రౌండ్‌లో శాలువా, పూలమాలలతో ఘనంగా ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫ్రెండ్లీ షటిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాల బిల్లులు చెల్లించాలని రోడ్డెక్కిన పాడిరైతులు



**ఉప్పునుంతల, జూన్ 26 ప్రభాతవార్త:** పాడి పశువులను పెంపొందించుకుని పాడి తమ జీవన శైలిగా నమ్ముకుని జీవిస్తున్న పాడి రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై బుధవారం రోడ్డుపైకి వచ్చిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో పాడి రైతులు తమకు గత రెండు నెలల నుంచి బిల్లు రావడం లేదని విజయ పాడి రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాకొద్దంటూ రోడ్డుపై పారబోశారు. ఈ సందర్భంగా అచ్చంపేట పాల శీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి పాల బిల్లులను చెల్లించకుండా పాడి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పాడి నమ్ముకుని ఉన్న రైతులు కనీసం తన అవసరాలను తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని, కేవలం విజయ డైరీని నమ్ముకొని, ప్రైవేట్ డైరీలా ప్రలోభాలకు తలొగ్గకుండా విజయ డైరీ అందిస్తున్న ప్రోత్సాహకాన్ని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నామని దీంతో మా బాధలు వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విజయ డైరీలో పెండింగ్‌లో ఉన్న బిల్లును వెంటనే మంజూరు చేసి పాడి రైతుల ను ఆదుకోవాలని వారు కోరారు. ఆందోళన కార్యక్రమంలో అచ్చంపేట పాలశీ తలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, పాడి రైతులు సీమర్ల జంగిరెడ్డి, చల్ల సంతోష్‌రెడ్డి, నడింపల్లి రమేష్‌గౌడ్, పర్వతాలు, శివశంకర్, బర్లపెద్దరాములు, మేడమోని శేఖర్, రామకృష్ణ, మల్లేష్, ఆలూరు ప్రభాకర్, బిఆర్ఎస్‌యువజన సంఘం అధ్యక్షుడుఎల్లయ్య యాదవ్, చిన్నజంగయ్యఅధిక సంఖ్యలో పార్టీ రైతులు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడిన వెల్దండ ఎస్ఐ రవి

మొదటి పేజీ తరువాయి భాగం..

చెందక, అత్యాశకు వెళ్లి అవినీతి నిరోధక శాఖకు పట్టుబడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట నిత్యం ఏసీబీ అధికారులు అవినీతి అధికారులపై దాడులు చేస్తూ పట్టుకుంటున్నారు. మాకేం కాదులే... ప్రజలను పీడించి అవినీతి సొమ్ము సంపాదించి అందాలమెక్కాలనే ఆశతో పట్టుబడి కటకటపాలవుతున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 31న ఎస్ఐ రవి చారకొండ నుంచి బదిలీ అయి వెల్దండ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన 6 నెలల్లోనే ఏసీబీ అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళితే... ఏసీబీ డీఎస్పీ కృష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... కల్వకుర్తి పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన దేరంగుల వెంకటేష్ ఇంట్లో ఈ నెల 17న రాళ్లు పగులగొట్టేందుకు వినియోగించే మందు సామాగ్రి, 2 పెట్టెల జిలటిన్స్ స్టిక్స్, 7 డిటోనేటర్స్ దొంగల నుంచి కొనుగోలు చేసి నిలువ చేశారు. క్రషర్ మిషన్‌లో దొంగతనం చేసిన దొంగలను పట్టుకొని విచారించగా వెంకటేష్‌కు విక్రయించినట్లు సమాచారమివ్వడంతో... ఎస్ఐ రవి ఆధ్వర్యంలో వెంకటేష్‌ను పట్టుకొని 2రోజుల పాటు విచారించారు. కేసు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.50వేలు ఇవ్వాలని లంచం డిమాండ్ చేశారు. బాధితుడు వెంకటేష్ ఈ నెల 19న దేరంగుల వెంకటేష్ ఏసీబీని ఆశ్రయించాడు. చరవాణి కాన్ఫరెన్స్ కాల్ ద్వారా ఎస్ఐరవి సూచన మేరకు కల్వకుర్తి పట్టణంలోని అంబులెన్స్ డ్రైవర్ విక్రమ్‌కు ఇవ్వాలని సూచించడంతో...వెంకటేష్ విక్రమ్‌నుకలిసి డబ్బులు ఇస్తున్న తరుణంలో ఏసీబీ అధికారులు పట్టుకొని ఎస్ఐ రవిని, అంబులెన్స్ డ్రైవర్ విక్రమ్‌ను మంగళవారం పట్టుకొని విచారణ చేశారు. బుధవారం ఉదయం అరెస్ట్ చేసి మహబూబ్‌నగర్ ఏసీబీ కార్యాలయానికి తరలించి అక్కడి నుంచి నాంపల్లి ఏసీబీకోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. గతంలో ఒక తహసీల్దార్, ఒక ఎస్ఐలు ఏసీబీ అధికారులకు పట్టుబడగా, తాజాగా మరో ఎస్ఐ ఏసీబీ అధికారులకు చిక్కారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం.

యాంటీ డ్రగ్ షోల్డర్ అనే పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద జడ్పిచైర్ పర్సన్ సరిత, కలెక్టర్ బి.యం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు సెల్ఫీలు దిగారు. అనంతరం ఐడిఓసి కాన్ఫరెన్సు హాల్లో కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, అదనపు ఎస్పీ గుణశేఖర్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువత, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుకు నోట్ పుస్తకాలు పంపిణీ

**మహ్మదాబాద్, జూన్26 ప్రభాతవార్త:** మహ్మదాబాద్ మండలం మంగంపేట తండా ప్రాథమిక పాఠశాలలో సీనియర్ అడ్వకేట్ వంగిపురం కృష్ణ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అదే గ్రామానికి చెందిన మణిబాయ్ పలకలు అందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ప్రతి తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతిగా నగదు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే అడ్వకేట్ దంపతులను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులురంగ్యానాయక్, పాండు, బాలు, మనిభాయ్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు ప్రాణానికి ముప్పు : ఎస్సై

**తెల్కపల్లి, జూన్26 ప్రభాతవార్త:** మత్తు పదార్థాలు ప్రాణానికి ముప్పని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని స్థానిక ఎస్సై బి. నరేష్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మండల పురవీధుల గుండా తిరుగుతూ అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి యువతకు, ప్రజలకు తెలియజేశారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకొన బడతాయని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఏఎస్సై రామస్వామి, పోలీస్ సిబ్బంది ఆంజనేయులు, ఉషన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందుబాటులో కవర్స్, ఎరువులు

**చిన్నంబావి, జూన్ 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొప్పునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల రైతులకు అందుబాటులో టార్పాలిన్ కవర్లు, ఎరువులు, క్రిమిసంహారక మందుల పిచికారి యంత్రం అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో ఛైర్మన్ నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని ఎరువులు, యూరియా, 20.20. 0.13, డిఏపి, టార్పాలిన్ కవర్లు 17 వందల నుండి 5900 వరకు వివిధ సైజులలో లభిస్తాయని తెలిపారు. అలాగే పంట పొలాల పురుగు మందులు పిచికారి చేసే స్ప్రే పెట్రోల్ పంపు రూ.9 వేలు గలది అందుబాటులో ఉన్నాయని కావలసిన వారు కొప్పునూరు సింగిల్ విండో కార్యాయంలో సంప్ర దించాలని ఛైర్మన్ నరసింహారెడ్డి, సీఈఓ నాగరాజులు తెలిపారు.

### గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు..

# అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి జూన్26 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని బుధవారం మధ్యాహ్నం ఐ.డి.ఓసి సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్, హరితహారం కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంటింటికి చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పకడ్బందీగా అమలు జరిగేందుకు ప్రత్యేక అధికారులు వారంలో మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో మల్టి వర్కర్స్‌ల హాజరు రిజిస్టరు, మురికి కాలువల నిర్వహణ రిజిస్టరు, మురికి కాలువల నిర్వహణ రిజిస్టర్, తాగు నీటి ట్యాంక్‌ల శుభ్రం చేసే రిజిస్టర్ (3) రిజిస్టర్లు తప్పకుండా ఉండాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దోమలను నివారించి పారిశుద్ధ్య కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిస్తే డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వ్యాధులను అరికట్ట వచ్చన్నారు. మిషన్ భగీరథ నల్లాల సర్వే పూర్తి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. స్వచ్ఛభారత్ మిషన్‌కింద ఎవరికైనా మరుగుదొడ్లు అవసరం ఉంటే లబ్ధిదారులను గుర్తించి పంచాయతీ సెక్రటరీ ద్వారా ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ఉపాధిహామీ కింద చేప చెరువులు, నీటి కుంటకు ఏర్పాటుకు రైతులను అవగాహన కల్పించి ఆసక్తి ఉన్న చోట కుంటలు పూర్తి చేయించాలని సూచించారు.

హరితహారం... ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని. లక్ష్యం పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఉన్న రోడ్లకు ఇరువైపులా పెద్ద మొక్కలు నాటించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న లేఅవుట్లు ఎన్ని ఉన్నాయి, 10 శాతం ల్యాండ్ ఎంత వారి పూర్తి నివేదికలు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. లేఅవుట్ లలోని 10 శాతం భూమిలో పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలు పెట్టాలని సూచించారు. అన్ని చోట్లా 6 అడుగుల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ జెడ్పిసీఈఓ యాదయ్య డిఆర్డిఏపిడి ఉమాదేవి డిపిఓ కే.రమణ మూర్తి, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**కొత్తకోట జూన్26 ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో ఉన్న పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కొత్తకోట మున్సి పాలిటీలలో పర్యటించి పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. శానిటేషన్ సిబ్బంది హాజరుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ పురపాలికల పరిధిలో ప్రధాన మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్లకు ఆదేశించారు. కాలువల్లో నీరు ఎక్కడా నిలువ ఉండకుండా చూసుకోవలన్నారు. కొత్తకోట పురపాలక పరిధిలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ప్రధాన కాలువల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. శానిటేషన్ సిబ్బంది మురుగు కాలువలను శుభ్రపరిచే సమయంలో గ్లౌస్, బూట్లు ధరించాలని చెప్పారు. పురాల్లో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. వనపర్తిలోని పాత యూకో బ్యాంక్ దగ్గర కొనసాగుతున్న బీటీ రోడ్డు విస్తరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. రహదారులపై మలుపుల దగ్గర సేఫ్టీ లైన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.



నర్సరీలను పరిశీలిస్తున్న కలెక్టర్

**నర్సరీల పరిశీలన:** కొత్తకోట పట్టణంలో ఉన్న నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. నర్సరీలలో స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. నర్సరీలలో ఉన్న పెద్ద మొక్కలను అవసరమైన చోట నాటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపల్ ఏఈలకు సూచించారు. లేఅవుట్లు, పార్కులు, వాకింగ్ వేలు సహా టౌన్ లో మొక్కలు నాటడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి వేగంగా పూర్తి చేయాలన్నారు. కొత్తకోట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్మాణ చివరి దశలో ఉన్న యూత్ భవనాన్ని పరిశీలించి వారం రోజుల్లో మిగతా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జడ్పీసీఈఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రి కార్మికుల వేతనాల పెంపుకై డియంఈ ముట్టడి

**వనపర్తి ప్రతినిధి జూన్26 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య భద్రత పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు కనీస వేతనాల పెంపుకై, కాంట్రాక్టర్ల అవినీతి అక్రమాలపై జూలై ముడవ తేదీన చలో డీఎంఈ పేరుమీద వైద్య విద్య సంచాలకుల కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ తెలిపారు. బుధవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని ఎంసిఎచ్ విభాగంలో పారిశుద్ధ్య పేషంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పారదర్శకంగా అందడం లేదని ఇందులో కాంట్రాక్టర్ల చేతివాటంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక దోపిడికి గురవుతున్నారని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి 15600 రూపాయల నుండి పిఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ ఫోను 13600 రూపాయలు నేరుగా కార్మికుని ఖాతాలో జమ కావలసి ఉందని ఇదే జీవో 60 కింద ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి అమలవుతున్న థర్డ్ పార్టీ ఏజెన్సీ కింద పనిచేస్తున్న పారిశుద్ధ్య పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు మాత్రం అమలు కాకపోవడం శోచనీయమన్నారు. అప్పటి డీఎంఈ కాంట్రాక్టర్లకు దోచి పెట్టే విధంగా దొడ్డి దారిన తప్పుడు సర్క్యులర్ విడుదల చేసి కార్మికులను తీవ్రమైన అన్యాయానికి గురి చేశారని అన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యా సంచాలకులు కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి ఆసుపత్రి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వనపర్తి జిల్లా సహాయ జి.గోపాలకృష్ణ, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా ఆంజనేయులు, మహేష్, ఉష, లక్ష్మి, కవిత రాణి, నాగమణి, ప్రేమకుమారి, అరుణ తదితరులు పాల్గొన్నారు.





# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జూన్26 ప్రభాతవార్త:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు ప్రాణానికి ముప్పు అని, వాటికి దూరంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి యువతకు పిలుపునిచ్చారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో ప్రపంచ డ్రగ్స్ రహిత సమాజం కోసం కళాశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడకం వల్ల రోగ నిరోధక శక్తి క్షీణించిందని, క్రమంగా ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. గతంలో పట్టణాలకే పరిమితమైన డ్రగ్స్ నేడు పల్లెలకు వ్యాపించడంతో ఎంతో భయాందోళన కలిగించే విషయమని, వాటిని అరికట్టి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామన్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ వంటి వ్యాధులకు గురి కావడంతో పాటు తీవ్ర ఒత్తిడి చేత ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. మత్తుపదార్థాలకు బానిసలైన వారు దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలకు పాల్పడే అవకాశాలు ఉంటాయని, వీటన్నింటికి దూరంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం డ్రగ్స్ నివారణకు కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి, పోలీస్ సీఐ నాగార్జున, ఎస్ఐలు మాధవరెడ్డి, వీరబాబు, ఎక్సైజ్ ఎస్ఐ వివేక్‌తో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.





డ్రగ్స్ నివారణ కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## మాదక డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యత

**ఇటిక్యాల, జూన్ 26 ప్రభాతవార్త:** మాదక డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యత అని డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎస్సై వెంకటేష్, ఎంఈఓ రాజు యువతను కోరారు. బుధవారం అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతి టెక్నో పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ జీవితంలో స్థిరపడాల్సిన సమయంలో చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను యువత నాశనం చేసుకోవద్దని యువతను కోరారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని డ్రగ్స్ ఎక్కడైనా వినియోగిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా నూరేళ్ల జీవితాన్ని డ్రగ్స్‌ను ఉపయోగించకు కుటుంబాన్ని ఒంటరి చేయకు అనే నినాదాన్ని విద్యార్థులు ర్యాలీలో నినాదాలు చేశారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే కలిగే ఇబ్బందులపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, కరస్పాండెంట్ మధులికరెడ్డి, ప్రిన్సిపల్ నందిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భూత్పూర్‌లో బీజేపీ నిరసన

-ఇంటిపన్ను తగ్గించాలని భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్‌లకు వినతి

**భూత్పూర్, జూన్ 26, ప్రభాతవార్త:** గడిచిన నాలుగైదు నెలలుగా భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీలో ఇంటి పన్నుల బెడద ఎక్కువైందని, అధికంగా పన్నుల వడ్డనను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కొందరు ఇంటి యజమానులతో కలిసి బీజేపీ భూత్పూర్ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం భూత్పూర్ పట్టణ కూడలిలో నిరసనలు, ధర్నా నిర్వహించారు. ఒక్కో ఇంటికి రు.వేల సంఖ్యలో టాక్స్ రూపంలో బిల్లులు వేస్తున్నారని, బిల్లుల మోతను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎండి ఫారూఖ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు రాజ్‌గోపాల్‌రెడ్డి, ముత్యాల నర్సింహులు, సిద్దాయపల్లి రాజు, మహానంది, బ్రహ్మన్న, పట్నం శ్రీను, మల్లేష్, పట్నం శ్రీశైలం, చెన్నయ్య, వెంకటేష్, విజయ్, మహేష్, జితేందర్, కృష్ణ, రాజు, భాస్కర్, శివన్నగారి వెంకటేష్, రాము, మల్లేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, వైస్ ఛైర్మన్ కెంద్యాల శ్రీనివాస్, కమిషనర్ సురేందర్‌రెడ్డిలకు వినతిపత్రాలు సమర్పించారు.



మున్సిపల్ ఛైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు



## ఎమ్మెల్యే జిఎంఆర్‌కు ఘన సన్మానం

**రాజాపూర్, జూన్ 26 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని ఇదిగానిపల్లి గ్రామానికి బుధవారం విచ్చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డిని నాయిన్‌చెరువు తండాకు చెందిన పలువురు గిరిజన నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇదిగానిపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి తనయులైన రాకేష్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, రజనికాంత్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా తమ నివాసంలో కలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని నాయిన్‌చెరువు తండాకు చెందిన గిరిజన నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే జిఎంఆర్‌ను సన్మానించిన వారిలో గిరిజన నాయకులు మహేందర్ నాయక్, జె.శంకర్, కె.శంకర్, రాజునాయక్, రామునాయక్, సంజునాయక్, శివ నాయక్, అరుణ్‌నాయక్, నవీన్ నాయక్, రాజేందర్ నాయక్ ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్

**బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల చెక్కు అందజేసిన మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 26 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భరోసానిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన కేతావత్ కమలమ్మ ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మరణించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ప్రవేశపెట్టిన భారత రాష్ట్ర సమితి ఇన్సూరెన్స్ విభాగం నుంచి కేతావత్ కమలమ్మ కుటుంబ సభ్యులు కేతావత్ శంకర్‌కు బిఆర్ఎస్ పార్టీ నుండి రూ. 2 లక్షల చెక్కును మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, కౌన్సిలర్ ఆవుల అనంతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, నవకాంత్, పాల సతీష్ తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

**కల్వకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని ఎఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ డ్రగ్స్ రహిత దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి జాతీయ రహదారి వరకు ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ మాట్లాడుతూ గతంలో పట్టణాలకే పరిమితమైన డ్రగ్స్ నేడు పల్లెలకు వ్యాపించడంతో ఎంతో భయాందోళన కలిగించే విషయమని, వాటిని అరికట్టి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

## జూలై1 డిస్టిక్-కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్

**వనపర్తి రూరల్ జూన్ 26 ప్రభాతవార్త:** జాతీయ కీటక నియంత్రణ గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, ఆదర్శ్ సురభి సమావేశం కానున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ, ఆల్ మున్సిపల్ కమిషనర్, డిఆర్డిఏ, పిడిఆల్ ఎంపీడీఓస్, ఎంపీఓస్ కమిటీ మెంబర్స్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. కీటకజనీత వ్యాధిల నివారణ చర్యల నిమిత్తం అన్ని గ్రామాల సర్పంచులకు, కార్యదర్శులకు ఆహ్వానం పంపుతాం, పరిసరాల పారిశుద్ధ్యం దోమల, గుడ్ల నిర్మూలన చర్యలను చేపట్టాలి, గ్రామీణ ఆరోగ్య పారిశుద్ధ్య కమిటీ ముఖ్యంగా పారిశుద్ధ్యము, చెత్త పారవేస్తున్న వారిపై ఆరోగ్య శాఖ ప్రతి నిధులతో చర్చించి చర్యలు తీసుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన, గుట్టలను పర్యవహించి వెంటనే మరమ్మతులు చేయించాలి, నీటి నిల్వలను అరికట్టి దోమలు రాకుండా అరికట్టాలి, అంగన్వాడీ సూపర్వైజర్లను, కార్యకర్తలను ఆశ కార్యకర్తలను అంగన్వాడీ కార్యకర్తలను సమావేశం నిర్వహించి మలేరియా నివా రణ ఉపయోగాలు గురించి అవగాహన కల్పించాలి. అంగన్వాడీ కార్యకర్తలను సమావేశం నిర్వహించి మలేరియా నివారణ ఉపయోగాలు గురించి అవగాహన కల్పించాలి. అంగన్వాడీ కేంద్రాలు తల్లుల కమిటీల ద్వారా విస్తృత ప్రచారము కల్పించాలి, వైద్య ఆరోగ్యశాఖ కుంటుంబం సంక్షేమ శాఖ నుండి సాంకేతిక, లాజిస్టిక్ సహకారము తీసుకోవాలి. గ్రామీణమండల డివిజన్ స్థాయిలలో వివిధ కార్యక్రమాలకుప్రారంభోత్సవాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానం పలకాలి, దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన తరగతులను సమాజంలో నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కొరకు సంప్రదించవలసిన నంబరు 9553344918 జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయ చంద్రమోహన్ తెలిపారు.

## నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా గ్రామాల్లో కూలీ రేట్లు పెంచాలి

**తెల్కపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:** జిల్లాలో వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో కనీస వేతనాల చట్టాన్ని సవరిస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీరేట్లు పెంచాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని యోగా భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాస్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు వ్యకాస అరుణ పతాకాన్ని ఎగురవేసి అనంతరం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి శిక్షణ తరగతుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ కూలీలకు తక్షణమే కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు పనిముట్లు, పెండింగ్ బిల్లులు సకాలంలో అందించాలని కోరారు. మేట్లకు గుర్తింపు కార్డులు జారీ చేసి కనీస వేతనాలు నెలకు రూ.2600 ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం నాగర్‌కర్నూల్‌జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ, అధ్యక్షులు చింతఆంజనేయులు, ఉపాధ్యక్షులు బాలస్వామి, జిల్లానాయకులునందిపేట భాస్కర్, నాగరాజు, కోణాపురం వెంకటయ్య, రామకృష్ణ, కాశన్న, మేట్లసంఘంజిల్లా అధ్యక్షుడు శంకర్, ఉపాధ్యక్షుడులాలుగౌడ్, రైతుసంఘంరాష్ట్రఉపాధ్యక్షుడుగోపాస్‌లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సంస్మరణ సభను జయప్రదం చేద్దాం

**మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి సురేందర్**

**జడ్చర్ల, జూన్ 26 ప్రభాతవార్త :** హక్కుల పోరాటంలో ప్రాణాలు వదిలిన మాదిగ అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేద్దామని మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి సురేందర్ పిలుపునిచ్చారు. జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో సంస్మరణ సభకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మార్పీఎస్‌నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ పోరాటం మొదలై 30 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా వచ్చేనెల జులై 7న హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుల నాగేందర్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి రాజేందర్‌లతో పాటు మాదిగ జర్నలిస్టులు, ఎంఆర్‌పిఎస్ ఉద్యమకారులు పాల్గొంటారని తెలిపారు. 30 ఏళ్లుగా మాదిగ జనాభా దామాషా ప్రకారం ఉప కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందాలని సంకల్పంతో ఉద్యమాలు చేపడుతున్నామని అన్నారు. వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది మాదిగ బంధువులు అమరులయ్యారని ఆ అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మాదిగ జర్నలిస్టు ఫోరం సభ్యులతో పాటు ప్రతి ఒక్క మేధావి హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి పుల్లగుల శ్రీధర్, రాష్ట్ర నాయకులు దాసు, గిద్ద విజయ్‌కుమార్, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దగ్గుల బాలరాజ్, కరాటే శ్రీను, మెట్ట యాదయ్య, తుడుం శివ దర్శన్, కిశోర్ పాల్గొన్నారు.

## పూడ్చిన శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం

**అనుమానాస్పద మృతిగా పోలీసుల దర్యాప్తు**

**మృతుడు నాగన్న చెంచు ఈశ్వరమ్మకు సమీప బంధువు**

**కొల్లాపూర్, జూన్ 26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల మొలచింతలపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన చెంచు నాగన్న మృతదేహానికి నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య బృందం, డాక్టర్లు హనుమంతరావు, దశరథం, అధికారులు బుధవారం పోస్టుమార్టం నిర్వహించారు. చెంచు నాగన్న ఈనెల 4వ తేదీన అనుమానాస్పద స్థితిలో నల్లమల అడవిలో శవమై కనిపించాడు. నాగన్న మృతదేహానికి పోస్టుమార్టం లేకుండానే బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు. చెంచు నాగన్న సదరు గ్రామానికి చెందిన ఇటీవల పాశవిక దాడికి గురైన మహిళ ఈశ్వరమ్మకు సమీప బంధువు మామ కావడంతో మృతుడు నాగన్న మృతదేహంలో మర్మాంగాలపై దాడిచేసి హత్య చేశారని కుమారుడు సలేశ్వరం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు కొనసాగుతుంది. అందులో భాగంగా అంత్యక్రియలు పూర్తి చేసుకున్న చెంచు నాగన్న మృతదేహాన్ని పూడ్చి పెట్టడంతో బుధవారం వైద్య బృందం అధికారుల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు.